ఒడుగు! చిచ్చులపిడుగు

నా పేరు బాబ్జి నేను.

నా పేరు బాబ్జి. ఇంకో పేరు పిడుగు. మా బామ్మ నన్ను పిడుగా అంటుంది. అందుకు.

ఇంకో అప్పులు పేరుంది. ఇప్పుడు చెప్పడానికి టైముకాదు. అది చాలా పొడుగు. కావాలిస్తే మా నాన్నని అడుగు.

ఆగో మా నాన్న. మా నాన్నకి నేను కొడుకు. మా నాన్న పాపం గొడుగు. ఇలా అని కొత్త ప్రైవేటు మేష్టారు చెప్పారు. వీరు మంచివారు కాదు. అంటే చెడ్డవారు. అంటే వీరే కాదు. ఈ ప్రైవేటు మాష్టర్లు అందరూ అంతే. చిన్నప్పుడంతా చదువు చెప్పేస్తుంటారు. పైగా పాంటీపిల్లలు తిప్పేస్తుంటారు. తరువాత తాగి చెక్కలు చెడ్డుకుంటారు.

ఆ చెక్కలు చూసి బామ్మ కూడా అమ్మ బారోజు అనేసింది. (బామ్మకి అ ఆ లు కూడా బాగా రావులు). అంటేసేం మళ్ళా మేష్టర్లే పండి బాబూ అని చాపేస్తుంది.

అంటే అంటే ఇదే. (శేషమాట బామ్మ చెప్పింది). ఈ మాష్టారు అలుసు తీసుకున్నాడు. తీసుకుని మన్ను తిరుగుతున్నాడు. నేనేం చిన్నవాడినా లేకపోతే పసివాడినా? (నాన్న పగలెళ్ళు చాలా కాలిస్తే బామ్మ చిన్నవాడినా పసివాడినా అనుకుంటుంది).

ఇప్పుడప్పుడే ఏడో రోజు వాకు పిలాడినుంచీ ఈ మేష్టర్లు వాకోసం వస్తున్నారు. ఒకడి తరవాత ఒకడు. వీరు ఎవరోవారు కాదోయి. అందరూ నన్ను దిద్దాలుంటారనే. మొదట వాకోళ్ళు తెస్తారు. ఎప్పుడూ పకోడీలు తేరు. పైగా ఆ వాకోళ్ళు ఇస్తానందుకు చెక్కలు నేనెళ్ళమంటారు. వారు పని ఇస్తే (ఉత్తది ఒకటో రెండో తెస్తారు). నేను రెండు అంటే.....ఎన్ని పుంటాయి అంటారు. నేను ఏదో చెప్పగా. రెండు రోజులయ్యాక, అడుగుతారు. నేను చిన్నవాడినా లేకపోతే పసివాడినా. మేష్టరంతవాడు. నా అంత వాడు నేను. ఆ సంగతి చెప్పగానా— వారు ఒకటా మొదలు

పెడతారు. ఉత్తినే నన్ను కోస్తుడి—అనకేమో నేను మాటకుండా వాన్నకి పిలూరి చెప్పుకుంటారు.

ఎందుకు చెప్పాలి అంటుకే నేను తరవాత కోస్తుడేస్తాను. ఆ మేష్టరు ఇంక రాడు. తరవాత ఇంకో కొత్తదాడు.

మళ్ళీ వాన్ను నన్ను కోస్తుడతారు. రౌడీ రాస్కెల్ అటారు. మేష్టరు మాటలే అందరూ వింటారు.

అమ్మ నన్ను పోకిరీ వెధవా అంటుంది. ఒక్కోసారి వెధవకావా అంటుంది. దాన్ను అది పిలుగా అంటుంది. దాన్ను మంచిది.

నా అంతవాడు నేడు. నన్ను ఎవరూ తిట్టకూడదు. కొట్టకూడదు. కొట్టితే పాపం, అసలు నేను దిన్నవాడిని. నా నెత్తిమీద చేముడుంటారు. నన్ను కొట్టితే వాళ్ళే కొట్టడం అన్నమాట.

నేను పిరుంగా పెద్దవాణ్ణే అనుకోండి. అందుకని కొట్టాచ్చు. వత్తే, వాళే నన్ను కుర్ర కుంక అంటారుగా. అందుకనే నన్ను కొట్టకూడదు, ఇదే నా అభిప్రాయం.

ఈ మాట బాబాయి నేర్పాడు. బాబాయి దగ్గర ఇవి చాలా ఉన్నాయి.

నా చదువు సమస్యట. సమస్య అంటే కొత్త ప్రైవేటు మేష్టర్ని తేవడం. ఎవడూ రానంటున్నాడట. అసలు ఇష్టరు. చదువూ సంధ్యా వద్దు అంటాడు బాబాయి.

ఇది బాబాయి అభిప్రాయం. బాబాయి సంధ్యవార్దరు. నాన్నకూడా. దాన్ను రోజూ గంటి వార్నియుంది.

బాబాయి మాట ఎవరూ వినరు. పిడిశావు పో అంటారు. వాళ్ల కాలేజీలో ఓ అమ్మాయి ఉంది. పరవాలేదు బాగానే. పిఱుఱదుకో. అది ఒక్కటే బాబాయి మాట వింటుంది. యస్ అంటుంది. యస్ అంటే ఇంగ్లీషు అన్నమాట. నాకు ఇంగ్లీషు ఇంకా బాగా రాదు. అయినా ఆ మాటకి అర్థాలున్నాయట. ఎందుకుండవు? తెలియాలి అంటే. నాకు కోపం వస్తే బాటర్ డమాల్ అంటాను.

అది ఎవరికీ తెలియదు. నేను అలా అంటే నాన్న అడ్డివెధవా అంటాడు. ఆ మాటకి అసలు అర్థం లేదంటాడు. ఎందుకు లేదు? ఉంటుంది. తెలియాలి, అంతే. బాటర్ డమాల్ అంటే అర్థం లేదూ అది అర్థం అన్నమాట.

ఇది ఒక్క ప్రైవేటు మేష్టరుకే తెలుసు. ఆ మేష్టరుకి పేపరెంపోయినా తెలుస్తుంది. తెలివిగల వాడన్నమాట. అందుకే వాడగ్గిర మానేశాడు.

ఇప్పుడు కొత్తవాడు. వీడు మనోయిలే పదిలోఁ ఉంటాడేమోలే. చిన్నపిల్లల్ని (నేను కాదుమరి. నేను పెద్దబాల్లే) ఎలా నేస్తం కట్టాలో, నేను సలహా లిస్తాను. సలహా అంటే అభిప్రాయం, అంటే వాళ్ళు బాగా తెలీదు. బాబాయి నడుగు.

వా దగ్గిర పది మేష్టర్లు పనిచేశారు. వాళ్ళు చేసిన తప్పులు వాళ్ళు కంఠతావచ్చు. వా తొడమీద, చెవిమీద ఇంకా ఆ మార్కులు ఉన్నాయి. అందుకని కుంచెం సలహాలు ఇస్తాను. అప్పుడు పెంకిమేష్టర్లని దించెయ్యాలో మంచిపిల్లలికి తెలుస్తుంది. మంచి పిల్లలికి ఎలా చదువు చెప్పాలో పెంకిమేష్టర్లకి తెలుస్తుంది.

అసలు ప్రైవేటు చెప్పడం అంటే తిట్టడం అని అర్థం. కొట్టడం అని కూడా అర్థం.

ఈ ప్రపంచంలో ప్రైవేట్లు ఎన్నోరకాలు. ఎన్నిరకాలో నే చెప్పలేను. పది రకాలుంటాయేమో. ప్రైవేటు మేష్టర్లు కూడా ఎన్నోరకాలున్నాయి.

మొగ మేష్టర్లు, ఆడ మేష్టర్లు, కర్రకోడుని, నల్లకోటుని.....ఇంకా గుండు మేష్టర్లు, పింక మేష్టర్లూ (పూర్వకాలంలో వాళ్ళు ఈ రెండూ ఉండేవి. మేష్టర్లు కాదు, గుండూ పింకూనూ)

కొంతమంది చూట్టానికి అచ్చంగా ప్రైవేటు మేష్టర్లులా ఉంటారు. కాని నిజంగా కాదు.

కొంతమంది చూట్టానికి ప్రైవేటు మేష్టర్లులా ఉండరు. కాని నిజంగా అవుదు.

ఇంకుంచెంమంది చూట్టానికీ, నిజంగానూ ప్రైవేటు మేష్టర్లే. అలాగే కొన్ని మేష్టర్లు కుంచెం పాఠం చెప్తారు. కొందరు ఉత్తినే తిట్టుతారు.

మా యింట్లో బామ్మ, నాన్న, బాబాయి వీళ్ళు ఇంకోరకం ప్రైవేటు మేష్టర్లు అన్నమాట.

పొద్దున్నే అమ్మేమో బామ్మకి వంటకి కావలసినవి అన్నీ చక్కగా యిచ్చాక. యిచ్చకపోతే బామ్మ యిలా కోపంగా మొహంపెట్టి అమ్మకి ప్రైవేటు చెప్పేస్తుంది.

అమ్మ నన్ను ఎప్పుడేనా కొట్టితే, నాన్న అప్పుడు అమ్మకి ప్రైవేటు చెప్తాడు. నేను తెల్లబోట అనుకున్నాను కాని, ప్రైవేటు అని బాబాయి చెప్పాడు.

మధ్యాన్నం అప్పుడు, బామ్మ ఒక్కోసారి అమ్మ బుగ్గమీద చేతితో పాడిచి నీ యిల్లు బంగారంగానూ అని కోప్పడుతుందా; అమ్మ మాత్రం యాడవదు. ఓలా నవ్వుతుంది. (అమ్మ అలా నవ్వితే భలే బావుంటుంది. నేను కూడా అలా నవ్వగలను). ఒక్కోసారి నాన్న ప్రైవేటు చెప్పినప్పుడు కూడా అమ్మ సారిగా నవ్వుతుంది.

ఓహోరేమో నాన్నేమో, అమ్మ చెవి పట్టుకుని తీ ఇస్తున్నాడు.

అంతట్లోకి నాకు ఆకలేసింది. అమ్మా ప్రైవేటు అయిందా, ఆకలేస్తోంది అన్నం పెట్టుదునాని అన్నాను.

అమ్మకి కోపం వచ్చింది కాబోలు. కాని అప్పటికింకా నవ్వు అయిపోలేదు. అందుకని రెండు తోటి "నీ పోటీ వెధవకానా" అంది కోపంగానూ, నవ్వుతూనూ.

నాకు తరవాత బాబాయి చెప్పారు. ప్రైవేటు చెప్తుంటే అన్నం పెట్టమనకూడదూ అని. ఇదో ఈ పెద్దవాళ్ళేం, ఎప్పుడూ విమిటో పరిగ్గా చెప్పరు. దీన్నే లోపం అంటారేమో. ఇలా అని మనం అంటే మళ్ళీ కోపం.

ఇంతెందుకు, ఆ పేళ సాయంత్రమే బాబాయి నన్ను సావిట్లో కూర్చోపెట్టి ప్రైవేటు చెప్తున్నాడా, శిక్షతో చివో. అంతట్లోకి ఓ నిడుపు ప్రైవేటు మేష్టరులాంటాయన ఒచ్చారు.

ఒచ్చి, నన్ను చూసి ప్రైవేటు చెప్పకుంటున్నావా బాబూ అన్నాడు.

నాకు ఒళ్ళుమండిపోయింది. పొద్దున్నేగదా ప్రైవేటు చెప్తున్నపుడు ఎవళో వచ్చి మాట్లాడకూడదనన్నారు బాబాయి. పొద్దున్న అందుకనే అమ్మ నన్ను తిట్టింది కూడా. ఈ ప్రైవేటు మేష్టరులాంటి ఆయన చిన్నవాడా చిత్తకవాడా. అందుకని నాకు ఒళ్ళు మండిపోయింది.

"నీ పోకిరీ వెధవకానా" అన్నాను.

అంతే, ఇంకేం అవలేదుగదా. కాని బాబాయి మొట్టికాయి వేసేశారు. అంతట్లోకే బామ్మవచ్చి అరి పిరిగా అంది. అమ్మ వచ్చి దీప్పకాయ వెధవా అంది. ఆ ప్రైవేటు మేష్టరు లాంటి ఆయన కూడా అరి బడవా అనేశారు.

ఇంతవరకూ నా తప్పు విమిటో వాళ్ళు చెప్పలేదు. మేష్టరు అని అంటే దేవుడు అని మాత్రం

చెప్పారు. అనకపోతే ఏమిటో చెప్పకేడు నాన్నా అన్నారు. అప్పుడు వచ్చినవాడే నాకు కొత్త ప్రపేటు మేష్టరుట.

ఎవడికి తెలుసు ముందస్తుగా చెప్పకపోతే? మనమనా మా బామ్మకే తెలీదు.

అందుకని ప్రపేటు మేష్టర్లు కొత్తగా ఒచ్చినప్పుడు ముందస్తుగా వాళ్లేనా చెప్పాలి. లేకపోతే అమ్మా నాన్నా యేనా చెప్పాలి.

లేకపోతే, ఇలాగే అవుతుంది. ఇలాగే అయితే, పిల్లలు ఊరుకోరు. నేను మంచివాణ్ణే కాబట్టి (అప్పుడు అందరూ నన్ను పెంకివెధవాయి అన్నా) పోన్లే గదా అని, ఆ మేష్టరుచేత మూడ్రోజులదాకా ప్రపేటు చెప్పించాను. అదే యింకోటైతేనా ఒకరోజు కూడా చాన్సు ఇవ్వరు.

నా దగ్గరి పదిమేష్టర్లు పని చేశారనుకో; వాళ్లందరూ నిజంగా మంచివాళ్ళే. నేనంటే ఇష్టం. కాని పాపం రెండ్రోజులో పదకొండ్రోజులో అయ్యాక వాళ్ళే మానేసేవాళ్లు. నన్ను భరించలేను అని చెప్పారుట నాన్నతో. (భరించడం అంటే మొయ్యడం అని బాబాయి చెప్పాడు) ఉత్తి అబద్ధం. నేను వాళ్ళ తీపుమీద పహారీ చేస్తానని ఎప్పుడూ అనలేదు కూడా. అయినా వాళ్ళలా అనడం అన్యాయం కాదూ? అని అడుగుతున్నాను.

అయితే అన్యాయం అని తెలీదు వాళ్ళకి. అపార్థం తెచ్చుకున్నారన్నమాట. అంటే కోపం తెచ్చుకోవడం అంట. ఇలా అయితే పిల్లలు ఎంత అపార్థం తెచ్చుకోవాలి?

ఒక మాట చెప్తా వినండి. నేనున్నాననుకోండి. నాకు ప్రపేటు చెప్పిన ఒక్కొక్క మేష్టరు ఒక్కొక్క రకంవాడు. ఒక మేష్టారేమో నా చెవికి తీ ఇచ్చినప్పుడేమో యిలా ఎడమవేపుకి తిప్పుతాడుగదా.

పోన్లే అని ఊరుకుంటామా, ఇంకో కొన్నాళ్ళకి కొత్తదొస్తాడు కదా? వాడేమో ఆ చెవినే కుడివేపుకి మెలిపెడతాడు. మళ్ళా ఇంకో మేష్టరు ఎడంవేపుకి తిప్పుతాడు. ఇలా అవుతే చెవి పాడైపోదూ.

అంతేకాని అమ్మో కుర్రవెధవ, నీకి చెవిని ఇరవైసార్లు మేష్టరు ఎటువేపు మెలిపేశాడని అడుగుతాడా అని చూస్తాను. ఎప్పుడూ అడగడు.

పోనీ మా నాన్నా, అమ్మా ముందస్తుగా చెప్తారా. చెప్పరు. నే నెందుకు చెప్పాలి. చెప్పను. యిప్పుడు చెప్తానమ్మా.

యేమిటంటే, ముందు మేష్టర్లకి సలహాలు ఇస్తాను. యెందుకంటే, మేష్టర్లంటే గురువు. గురువంటే దేవుడు. అందుకు.

ఒకటి: ప్రైవేటు మేష్టరు కొత్తగా ఒక కుర్రాడింటికి వచ్చేటప్పుడు ముందస్తుగా పాతమేష్టరు ఇంటికెళ్ళాలి. వెళ్ళి ఇదో పాతమేష్టరూ పాతమేష్టరూ నువ్వు అల్ల వారిపిల్లడు ఫలానా బుడుగుకి చెవి ఎలా మెలిపెట్టేవాడివి? ఎడంచేవుకా, కుడికా? అని అడిగిరావాలి. లేకపోతే, ఫలానా వస్తే అడిగెయ్యాలి. అప్పుడు నేను చెప్తాను.

ఇంకోటి: కొత్త మేష్టర్లు కుంచెంలోఅలేనా తలపాగా చుట్టుకురావాలి. ఎందుకంటే, కొన్నిసార్లు పెంకిపిల్లలు అంటారు. గుండుమీద కొట్టుతారు. పెంకిపిల్లలేమిటిలే. ఓసారి నేనే అలా చేశాను ఒక మేష్టర్ని.

ఫరి: చాకోలేట్లు తెస్తే యేం లాభంలేదు. వేడి పకోడీలు తెస్తే పిల్లలు మీ మాట వింటారు. (నన్నడిగితే, ఓ కబురు చెప్తా. మా పక్కవీధిలో వారాయణ కొట్టులో పకోడీలు బావుంటాయి).

పదకొండు: పెద్ద పెద్ద మీసాలతో మా ఇంటి దగ్గిర వాగన్న అంత మీసాలతో చిన్న పిల్లలకి చదువు చెప్పడానికి రాకూడదు. కొందరికి భయం వేస్తుంది. ఇంకొందరికి, పొరపాటు మీద బుర్రకెక్కాడు ఉత్తినే అలా ఆ మీసాలనే మాడాలనిపిస్తుంది. మేష్టరు మాట్లాడినప్పుడు "విస్కట్టేమిటి" (ఈ మాట ఎలా రాయడమో బాబాయి వేర్సాడు) లాంటి మాటలు అన్నప్పుడు మీసాలు తమాషాగా కదులుతాయి. అందుకు.

పన్నెండు: మేష్టరు రోజూ రాకూడదు. ఓసారి తంబిస్సీ అని, ఇంకొకసారి తెరం అని (కదుపుకొస్తే అనకూడదు – ఎందుకంటే, అది మేష్టరొచ్చినప్పుడు పిల్లలికి రావాలి) ఎగగొట్టాలి. అలాచేస్తే పిల్లలు నస్సం అవుతారు.

పంది : ఇంకొక్కటి. ఈ ప్రైవేటు కోసం అని స్పెషల్‌గా వేరే గది ఇస్తే ఒద్దు అని చెప్పండి. నా మాట వినకపోతే మీకే నస్సం.

ఇంక పిల్లలకి కుంచెం చెప్తాను. జక్కడ్డింది పెద్దవాళ్ళు – ముఖ్యంగా ప్రైవేటు మేష్టర్లు అస్సలు నడవకూడదు.

నన్ : ఇదో, ఈ మేష్టర్లున్నారే చూట్టానికి మంచి వాళ్లేలా ఉన్నా, కుంచెం రోలుపోయాకా కొట్టుతారు. అలుసిస్తే ఇంకా కొట్టుతారు. అందుకని అది ఇవ్వకండి.

పంలేదు ఒకటే ముందస్తుగా, ప్రైవేటుకి స్పెషల్‌గా ఓ గది కావాలని అల్లరి పెట్టాలి. అందులో కూర్చున్నాక, ఓ పొట్టుగంట మామూలుగా ఊరుకోవాలి. మేష్టరు వచ్చితే సరి. లేకపోతే ఒక్కసారిగా, "బామ్మోయ్ వీడు గిరేస్తున్నాడేవ్" అని గావిగ అరవడమే. వాడు పిలంగా గిల్లడమో. అయినా గిర్లినట్లు యాడివాలి. మీకు బాగా తెలుసుగా. అలాచేస్తే మా బామ్మా మేష్టరూ

పోటాపుకుంటారు – తరవాత మేష్టరు మానేస్తారు. ఇంకో కొత్తవాడు రావడానికి ప్రదిరోజులు కూడా పట్టుతుంది.

టూ : మంచి మేష్టరయితే, అప్పుడు వాడు ఎలాగ కోపాలు వాడు. అలాంటి వాళ్లతో పోట్టాలు పెనుకోకూడదు. మనకే మంచిది.

థ్రీ : చిన్నపిల్లలు గుండూపిలా పెట్టుకోకూడదు. వాళ్ళ పూర్వజన్మాలు రెండూ ఉండేవి. అప్పుడు మా బామ్మ నన్ను మాసి పందులా ఉన్నావు అనేది. కాని, గుండు వుంటే ఎంత నష్టం అని? అందరికీ రెంటికెల్ల కొట్ట బుద్ధేస్తుంది. కొట్టుతారు కూడా మేష్టర్లు మొట్టికాయలు కూడా కొట్టుతారు. పోండు మాసి పోయేలా. ఇంకొన్ని నష్టాలున్నాయి. నాకు చాలా అనుభవం ఉంది కనుక చెప్తాను.

అనుభవం అంటే రెంటికెల్లలు, మొట్టికాయలు తినడం.

ఈ పెద్దవాళ్లున్నారే వీళ్ళకి చాలా సంగతులు తెలీవు. అప్పుడు ప్రపంచంలో వాళ్ళొక్కళ్ళే పెద్దవాళ్లనుకుంటారు. మనం పెద్దవాళ్ళం అని చెప్తేనా వినరు. పైగా నవ్వుతారు. అంతేకాదు మన్ని అందరి ముందరా అనుమానం చేస్తారు. మొన్న నేను బాలాయి వరస గురించి పెద్దవాళ్ళతో మాట్లాడుతున్నానా. అంతట్లోకి మా అమ్మ వచ్చేసి 'బొల్యేను కుందుగాని రామ్మా బుడుగూ' అని రెక్కపట్టుకుని బరబరా లాక్కుపోయింది. అది అనుమానం చెయ్యడం కాదూ. నేను బాధపడిపోయేశాను.

ఎవళ్ళేనా సరే నన్ను కనిక అనుమానం చేస్తే నాకు మండిస్తూంటా బాధ్యం వేసేస్తుంది. ఆనక, కోపం వచ్చేస్తుంది. మా అమ్మ, బామ్మా సరీసు. "బుడుగూ బొల్చి పోతుకుందుగాని లా అమ్మా" అనీ "బువ్వ పెత్తావా బుడుగూ" అనీ అంతాలు. నేను పదిసార్లు చెప్పాను. చిన్న పెదవులికీ చిన్న పెదవులికీ చెప్పినట్లు అలా బొల్చా, బువ్వా అని నాతో అనొద్దని. స్నానానికి లేవరా అనీ, లోం పెట్టుతాను రారా అని పిలవాలని చెప్తానా, వాళ్ళు వప్పేస్తారు. ఒక్కోసారి ఇంటికి పెద్దాళ్ళొచ్చినప్పుడు కూడా నన్ను కుర్రాళ్ళే పిలవ కట్టేసి అనుమానం చేస్తారు.

నా వైపు గురించి అంతే. నాకు అప్పుడు విడేళ్ళు.

ఎవరేనా అడిగితే మా అమ్మేమో ఆరేళ్ళండీ అని అబద్ధం ఆడేస్తుంది. మా బామ్మేమో యెట్టే, యేడీ వాలుగు వెళ్ళిందిగాని అయిదోయేడాది యింకా రాందే అని దబాయిస్తుంది. బాబాయి ఒక్కడే చెప్పు. నాకు ఫ్రీపేయింటాయని చెప్తారు లోకంతో.

లోకులంటే కాకులు. ఇలా అని బామ్మ అంటుంది. బాబాయి స్కూలెందుకో బామ్మ కాకుల్లా ఎండలో తిరుగుతారని కోప్పడుతుంది. అందుకు.

ఇందాకట్ల చెప్పున్నది అనుమానం వెయ్యడం గురించి కాదూ.

ఏం, మరీ అమ్మ ఆచేళ అలా నన్ను రెక్కట్టుకు తీసుకుపోయిందా, నాకు ఒళ్ళు మండిపోయింది. 'ఇంసల్టు' అన్నాను.

(ఇంసల్టు అన్నా కూడా అనుమానం వెయ్యడమేలు - ఇది ఇంగ్లీషు. బాబాయి ఈ మాటని బామ్మ కోప్పడ్డప్పుడు అంటాడు).

అమ్మ నవ్వడం మొదలెట్టింది. నాకు బోళ్ళు కోసం వచ్చేసింది. బొబ్బ పోయకోసు అన్నాను వెక్కిరిస్తూ. అప్పుడు అమ్మకీ కోపం వచ్చేసింది. వచ్చేసి ఉత్తి బొబ్బ అల్లా మార్చేసి, తలంటి పోసేస్తా నుండు అంది. అది నిజంగా తలంటి పోసేసింది. (అప్పుడు నాకు టోపీలుండేవి ఉండేదమకో).

నేను అప్పటికీ విడిచిపెడా, ఆ తరువాత, అమ్మ ఇంకోపారి గసుగుకున్నప్పుడు అమ్మని కోప్పడేశాను. ఎవళ్ళు మాత్రం ఊరుకుంటారు కోప్పడక. మహామహా చిన్నవాళ్ళే ఊరుకోరు. ఊరుకుంటే ఇంకా లోకువ కట్టేస్తారు. లోకువ కట్టడం అంటే అర్థం తెలుసూ. నాకు తెలీదు.

మా అమ్మ ఒక్కోసారి కోపంగా ఉన్నప్పుడు నాన్నని ముందస్తుగా గసుగుతుంది. తరువాత, కుంతెం విడుస్తుంది. అదన్నమాట.

యేం. ఇందాకా తలంటికి ముందు యేదో చెప్తున్నామగదూ బాబాయి వరస గురించి? నేను పెద్దవాణ్ణి అవుతున్న కొద్దీ న్యాయం గబుగు రావటంలేదు.

బాబాయి వరస చిమిటంటే, అసలు బాబాయి, సీత ఒక వరసగా కూడావి పడువుకోరు. నేను, మా స్నేహితులు మేస్టరూ ఎదురుగా కూర్చుంటామా. వీళ్ళు అలాగ కూర్చోరు. అందుకే బామ్మ వాళ్ళ వరస బాగుకేదంది. నేనూ అలాగే అనుకున్నా.

అమరుని బాబాయి గిరిబోసి వెళ్ళి, మీ వరస బాగులేదని నా అభిప్రాయం అని చెప్పేశా.

బాబాయి ఎర్రన

మేడిశాపులేపోయ్ బోడివెధవా బోడి అబ్బిరాయుడు నవ్వుతూ అనేశారు బాబాయి. అనేసి నా గుండుమీద ఓ టొంకిపెట్టి పుచ్చుకున్నారు. నీత పకపకా నవ్వేసింది.

బాబాయికి జడలు వేసంటే భయమ్మంత లేదు. భయమ్మంత అంటే, ఎమిటంటే –

మీ బాబాయి ఓ కాలేజీ పిల్లాడనుకో. ఆడపిల్లల కాలేజీలో ఓ అమ్మాయి చదువుతుందనుకో, (మనబ్బాయి, మీ బాబాయికి) అది రెండు జడలు వేసుకుంటుందనుకో. అది మా ఏరియాలోంచే కాలేజీకి వెళ్ళొస్తుంటదా రోజూ.

మా బాబాయి ఆ పేరే ఎదురుగుండా మొగ కాలేజీవేపు వెళ్తాడు. అప్పుడు చూసి నవ్వుతాడు కిర్లకోడిలోంచి. అంటే కిర్లకోడిలోంచి నవ్వడు. చూస్తాడన్నమాట.

మేం ఒక్కోసారి వంట అవలేదనుకో, కంకర్తా రయిలులాగ బాబాయి రేటు అవుతారు. ఆ జడల పిల్లమాత్రం చప్పుడే వచ్చేస్తుంది. అప్పుడు బాబాయి దాన్ని మాడ్డం ఎలా? నీ ధరుగుమీద కూర్చుంటే, దాన్ని ఏరా ఇప్పుడు కూర్చున్నావు అంటాడు. అమ్మ కూడా నవ్వుతుంది. అప్పుడు బాబాయి సిగ్గుపడతాడు. అందుకని, ఎమిటంటే, నన్ను వీధరుగుమీద ఉండమంటాడు. ఆ పిల్ల వస్తున్నప్పుడు ధరుగెత్తుకు వచ్చి చెప్తే తను వచ్చేస్తాడన్నమాట.

ఇది బాలాష్టం. అప్పుడు కొన్ని కార్డున్నాయనుకో అవి ముందర వేపూ వెనకాతలవేపూ ఒక్కలాగే ఉంటాయి. అందుకని దూరంనుంచి చూస్తే అలాటి కార్డు ఇటు పెట్టున్నాడో అటు పెట్టున్నాడో గుర్తుపట్టడం తెలీదు.

ఈ జడలమ్మాయీ అంతే. రెండు జడలు కదూ. ఓటి ముందరికి ఓటి వెనక్కి వేసుకుంటుంది. అందుకని వస్తోందో పోతోందో తెలీదుగదా దూరానికి.

యిలా ఓ రోజున నేను జప్పడి చూస్తూ అరుగుమీద కూచున్నా. యింతట్లోకి ఆ పిల్ల రైమ్‌మని రైలుబండిలా వచ్చేస్తోంది. నేను లోపలికెళ్లి బాబాయికి చెప్పి పిల్చుకొచ్చే సరికి బల్లు దాటిపోతుంది కదా అని, ఆ పిల్లనే ముందుపిల్చి కుంచెం అక్కడే ఉండు అని చెప్పి లోపలికెళ్ళా.

బాబాయి రాడే. రోడ్డు మీద నించుంది, రా బాబాయ్ అని చెప్పినా రాకేదు. పైగా అరవకు బోడివెధవా అని టొంకి పెట్టి కొట్టాడు.



ఇదే స్వాతంత్ర్యత లేదంటే అర్థం.

ఏం ఆ వేళ అలా బోడివెధవా అన్నాడా. మొన్ననూ, నీ పరువు బాగుకోసమంటే, బోడి అభిప్రాయం అని మళ్లీ అన్నాడా.

బాబాయి అలా వాడి బోడి అభిప్రాయం అనడానికి వాకు బోడిగుండు ఉండడమే గదా పరిత్రం అనుకున్నాను. ఆ పరిత్రాన్ని కోసం వచ్చేసింది. పరిత్రం అంటే కారణం. అంటే వాకు తెలీదు.

ఈ అభిప్రాయం వాదిదాదూ, బాబ్బడికే అని చెప్పేద్దామనుకున్నాను. కాని, ఏం లాభం, వాకు కొంచెం పిలకేనా ఉంది. బాబ్బుకి పిలక కూడా లేదు అందుకని ఊరుకున్నాను.

అయినా కోపం వచ్చేసింది. ఈ అన్నింటికీ ఈ బోడిగుండూ, పిలకాయేకదా పరిత్రం అనుకుని, వెంటనే వాన్ను కోటుజేబులోంచి ఓ కాలే తీసుకుని వా బండీ కొరడా (నిమ్మంకొరడా తెలుసుగా) పట్టుకుని రండయ్యని వెళ్ళిపోయాను ఎక్కడికి?

మెడ్రాసు క్రాసింగుషాపు అని ఓటుంది పక్కవీధి చివర.

మాది ఖరీదైన మెడ్రాసేగా. పనవాకి వెళ్ళాలికి — పది రోజులున్నాం.

అక్కడికివెళ్ళి, వాకు అర్జెంటుగా మెడ్రాసు క్రాసింగుషాపు చెయ్యమన్నాను.

వాడు రండి అని మర్యాద చెయ్యలేదు. పైగా మీ వాన్నని అడిగి రమ్మన్నాడు. ఇలాటి వాట్లో వాన్ను ఎప్పుడూ అనవ్వ పొస్తేదు. అందుకనే అడగలేదుకో.

మా వాన్నంతవాడు వాడూ, నా అంతవాడు నేడుగా, అందుకని పనివాలేదూ మెడ్రాసూ క్రాసింగుషాపు చేసేయ్యి అన్నాను.

వాడు ఓలా నవ్వాడు అలా నవ్వితే వాకు కోపంవస్తుంది. పీకేదా పనే.

అక్కడికి నా దగ్గర డబ్బు లేదనుకుంటున్నాడేమోనని, కాలే చూపించాను. ఇవ్వలేదుకో. మొండిస్తూ డబ్బు ఇవ్వకూడదు. పెద్దమాళ్ళన్నారు.

కాలే చూపించినా వాడు మెడ్రాసు క్రాసింగుషాపు చెయ్యనన్నాడు.

యలాగా, నీది గుండుకదా అన్నాడు అందుకే అర్జెంటుగా చేయాలి అన్నాను నేను.

చెయ్యకపోతే కొరడాతో కొరేస్తానన్నాను. వాడు చెయ్యలేదు. అందుకని చెప్పుని ఓటేస్తుకుని పరిగెడుతుని మా యింటికొచ్చేసా.

వాడూ ఏ పీడుగానే పంగెడతాడు. వా అంత సీపేడు కాడనుకో.

అయినా పట్టేస్కూని కొడేస్తాడని అవమానం కలిగింది.

అప్పుడు యింకో రోజ్లోంచి నిరుం జుటకాల చోటు కెళ్ళాను.

వాకు తెలిసి వాళ్ళంటారేమో మాడ్డామని. తెలిసిన వాళ్ళు కన్న వీళ్ళే నయం. తెలిసిన వాళ్ళు నేను పిలిస్తే బండి కట్టరు.

అక్కడ ఒక్కడే కొత్తవాడున్నాడు.

మా యింటికి రావోయ్ అని బండి కట్టించేసుకుని రయ్‌మని ఇంటికెళ్ళిపోయి, పెరట్లో కెళ్లిపోయి జాం వెట్టిస్కి పోయాను.

తరవాత పెద్దవాళ్ళందరూ ఒకళ్ళకొకళ్ళు ప్రెసెంట్లు చెప్పేసుకున్నారు. చివరకి నాన్నొచ్చి బాలాయికి గట్టిగా ప్రెసెంటు చెప్పేశారు.

క్రాపింగు వాడికి కోపం వొచ్చేలా దబ్బుర్చిన్నారు. అంతేకాకుండా బాలాయి వెంటనే ఓపారి క్రాపింగు చేయించుకోవాలన్నాడు. బామ్మ కూడా అంతేకావాలంది.

బాలాయి ఒద్దన్నాడు. పెద్దషాపుకెళ్తే కాని ఫాషనేబుల్‌గా చెయ్యరన్నాడు.

పోనీ ఇప్పుడు కుంచెం క్రాపింగు చేయించుకుని ఆనక పెద్దషాపుకి వెళ్ళుమంది బామ్మ. అప్పుడేమో ఆ పెద్దషాపుకి, ఈ బండీమీద వెళ్ళమన్నారు నాన్న.

కాని బండీవాడు క్రాపింగు అయ్యేదాకా ఉండనన్నాడు. అంతట్లోకి క్రాపింగుషాపు వాడు అప్పులు నేను క్రాపింగు చెయ్యను పొమ్మన్నాడు.

అప్పుడేమో వాళ్ళిద్దరూ నేస్తాలయిపోయారు. క్రాపింగు షాపింగు వాడు, బండీవాడి జుటకాలో ఎక్కిపోయాడు. ఇద్దరూ ఆ బండిలో వెళ్లిపోయారు.

అనేళ, మాయింట్లో అందరూ కలిసి ఒక్కసారి నా గుండెమీద ప్రెసెంటు చెప్పేశారన్నమాట.

అందుచేత గుండు ఉండడం సుద్దపంచుగ అన్న మాట. దండుగేమిటి దేంతరు కూడాను. ఉట్టిపుణ్యానికి మొట్టికాయలు కొట్టుతారు అందరూ.

అసలు దీనివల్ల అన్నీ దేంతరుకే. అప్పుడు నాకు బోడి గుండుమీద కోండి. (నిజంగా ఇప్పుడు కేరమకో. పూర్వకాలం ఉండేది). అంటే అందరూ టెంకిజెల్ల కిచ్చుకుంటారు. అప్పుడే నేను గారిగా వాళ్ళను కోప్పడేస్తాను. ఒక్కసారి నిజమైన కారణాతో కాకేస్తాను. అప్పుడు టెంకిజెల్ల కొట్టిన వాళ్ళే నన్ను పెంకి వెధవాయీ అంటారు. దీనివల్లనే ఇదంతా గుండు ఉండడమే కదా.

బోడిగుండు ఉంటుంది

ఇంకోటి ఈ గుండు మనకి ఉంటేనే దేంతరు కాదు. ఎవళ్ళకివ్వా దేంతరే. అన్నీ దేంతరుకే.

ఇప్పుడు సంబరానికి మా నాన్నతో కలిసి వెళ్ళామనుకో. అక్కడ గుండు ఉండేవాళ్ళు చాలామంది ఉంటారు. మా నాన్న నన్ను ఎత్తుకుంటారు కదూ. అందుకని నేను ఎంచక్కా దగ్గరికొచ్చిన ప్రతివాడి గుండుమీద ఓ మొట్టికాయో, అందకపోతే నోట్లో ఓ జెల్లకాయో, కొడతాం గదా. కొట్టాలని కొట్టం - అలా కొట్టబుద్ధేస్తుంది. వీళ్ళేమో పరే.

ఓసారి మా నాన్న నన్ను సంబరానికి తీసికెళ్ళారు.

నన్ను ఎత్తుకోవద్దు సుమా. నా అంతవాడిని నేను అని నాన్నని ముందస్తుగానే బెదిరించాను.

బెదిరించడం అంటే ఏమిటి -

నాన్నప్పుడేనా భోజ్జమీద రెండుజెడల సీతలాంటివాన్ని చూసి, బాగుంది కదరా బుడుగూ, మెట్లెగా ఈంత వెయ్యగలవా అంటాడనుకో. అప్పుడు నేను ఈంతేస్తే ఆ పిల్ల నాన్న అని ఇలా మొహంపెట్టి కోపంగా గబగబా వెళ్ళిపోయి, సందు చివర మెడ్కి తిరిగి నవ్వి మళ్ళీ వెళ్ళిపోతుందనుకో. అనకేమో నాన్న నన్ను ముద్దుపెట్టుకుని అమ్మతో చెప్పకేం అంటారు గదా?

నాన్న ముద్దిస్తే అమ్మకి ఎందుకు చెప్పకూడదూ? అయినా నాన్న వద్దన్నాడుగా. అందుకని నేను చెప్తానంటాను కదూ. అదీ బెదిరించడం అంటే.

చెప్తే పళ్ళు రాంగొట్టిస్తానని నాన్న అంటారు మారు? అదికూడా బెదిరించడమే.

ఏం? ఎత్తుకోవద్దని నేను ముందస్తుగానే బెదిరించినా, ఇవన్ మట్టేస్తారు వెధవా అని నాన్న నా మాట వినకుండా ఎత్తుకున్నాడు, సరే నాకేం అని, నేను దగ్గరిసా వచ్చిన వాళ్ళ నెత్తిమీద మొట్టికాయలు కాకేస్తున్నాను. ఎవళ్ళు కొట్టారో వాళ్ళకి తెలీదు లేదనుకో. కానీ, అంతట్లోకి ఇంకో తల తలా మెరిసిపోయే గుండువాడు దగ్గరికి వచ్చాడు. వాణ్ణే నేను పూర్వం ఎరుగుదును

కాని, ఎప్పుడూ తలపొగా పెట్టుకునే కనుడేవాడు వాడు. అందుకని అయనికి అలాంటి గుండు ఉందని తెలీదు నాకు. మా నాన్నకి తెలీదు.

నాన్నోయ్! చూశావా, వీడిది లోడిగుండు! అన్నాను ఆశ్చర్యపడిపోతూ.

నాన్న పకపక నవ్వేశాడు. నేనుకూడా నవ్వేస్తున్నాను. అంతట్లోకి అయిన ఆ యురుకులోనే వెనక్కి తిరిగాడు. వాడు చాలా ఎత్తు. నాన్నకన్నాను. నాన్న నన్ను ఎత్తుకున్నంత ఎత్తు.

ఏమిటా పొగరు? ఎందుకలా నవ్వుతారు అన్నాడు వాడు.

నా బుర్రం, నీ గుండుచూసి నవ్వొచ్చింది అన్నాను నేను.

ఎవ్ నీతో ఎవడు మాట్లాడాడు అన్నాడు వాడు.

నేను నీ అంత ఎత్తున్నాను నాతోనే మాట్లాడాలు అన్నాను నేను.

అంతట్లోకి మా నాన్న ఎవ్ ఓర్కోరా అన్నాడు.

అప్పుడు ఎదురుగుండా ఉన్న గుండువాడికి ఇంకా కోపం వచ్చేసింది.

నన్ను చూసి నవ్వి, పైగా ఎవ్ అంటావా అన్నాడు.

నిన్ను కాదు, మా అబ్బాయిని అన్నాడు నాన్న.

నన్నే అన్నాడు వాడు కోపంగా.

వాడు మా నాన్నకి ప్రైవేటు చెప్పేస్తాడని నాకు అనుమానం వేసింది. అందుకని నిజం చెప్పేశాను.

యేయ్! అట్టీ మా నాన్న నిన్ను చూసి నవ్వారూ, నన్ను ఎవ్ అన్నారూ అని చెప్పేశాను.

ఎందుకు నవ్వాలి? అంటామా అన్నాడు.

నేను నవ్వలేదు. వాడిదే పనా అన్నాడు నాన్న.

వీడేం పనో వాడేం తెలుసు? నువ్వు నవ్వావు అంతే అన్నాడు వాడు.

మా నాన్నకి రివిమా దోస్తులో పనీ అని చెప్పా నేను.

నా మాట యువట్లా వినలేదు.

నేను నవ్వలేదు అని అబద్ధం చెప్తాడు నాన్న.

"నువ్వు నవ్వావు" అని నిజం చెప్తారు వాళ్ళు.

మరి ఎలాగా? అంతట్లోకి నాకు మొట్టికాయ సంగతి జ్ఞాపకం వచ్చింది. ఆ సందట్లో చటుక్కున ఒక్కటి కొట్టాను – వాడు అటుతిరిగి ఉన్నప్పుడు. ఆ వెనకాతల ఇంకో అర్చి ఇంకో పిల్లాడ్ని ఎత్తుకున్నాడు గదా. ఆ పిల్లాడు నన్ను చూసి కాపీకొట్టాడు. అంటే ఓ మొట్టికాయ కొట్టాడు.

అందరూ నవ్వేశారు. తరవాత యుద్ధం జరిగింది. దీనికంతా ఫలితం అయినకి గుండు వుండడమేగదా?

అలా అని పెద్ద క్రాపింగు ఉన్నా కష్టమేననుకో. గుండు ఉంటే ప్రైవేటు మేష్టరు ఒకడెప్పు కొట్టేసరికి పారిపోవచ్చు. అదే క్రాపింగు ఉంటేనా. ముందస్తుగా జాట్టు గట్టిగా పట్టుకుని తరవాత చాంసేపు చితక్కొడతాడు. ఒక్కోసారి ఇలా పైకి ఎత్తి పట్టుకుంటాడు.

ఇందాకా చెప్పానే సంబరంతో సంగతి. ఆవేళ నాన్న ఇంటికెళ్ళాకా కోప్పడ్డాడుగదా నా మీద.

ఎందుకు వాళ్ళే రోడిగుండు అవాలి అనలు? అంటూ. రాడికి నిజంగా గుండు ఉందిగా అన్నాను నేను.

ఏడిశావు. రోడినిజం నువ్వూనూ అని గసరాడు నాన్న.

నాన్న ఇలా అనగానే ఎందుకో అమ్మకి నవ్వొచ్చింది.

వాడు చెప్పిన నిజం దాన్ని గురించే గదా అంది.

అప్పుడు నాన్నకి నిజం కోపం వచ్చింది. వేళాపాళా ఉండక్కూడా నిజం చెప్పడానికి అన్నాడు.

ఇగో! నిజం చెప్పేస్తాను చిన్న. నాకు ఇంత అనుభవం ఉంది గాని, ఈ నిజం అనేది ఎప్పుడు చెప్పాలో నిజంగా బాగా తెలీదు.

ఒక్కోసారి మా ఇంట్లో అమ్మ మినపరొట్టె చేస్తుందా అదివారంనాడు?

సరిగ్గా తినడానికి టైమైనప్పుడే కొందరు మీసాలవాళ్ళు నాన్నతో మాట్లాడడానికి వచ్చేస్తారు. ఎంతసేపటికీ కదలరు. నాన్న వచ్చేదాకా అమ్మ నాకు రొట్టె పెట్టదు. ఆ రొట్టేమో చల్లారిపోతోంది. ఎలాగా?

పాపం అమ్మ విసుక్కుంటుందికూడా. పోనీ వాళ్ళకి పెట్టుదామంటే, మేం ముగ్గురం గదా అని కుంటెంగానే చేసింది మరి.

"కబుర్లు చాలు ఇంక ఇళ్ళకి పోండి" అని గసురుతాను అమెకో – నా మాట ఖాతరు చెయ్యరు.

మినపరొట్టె చల్లారిపోతోంది. మీసాలవాళ్ళు ఎప్పుడు పోతారో అని నాలో నేనే (వాళ్ళకి వినబడేలా) విసుక్కుంటే, వాళ్ళు ఇలా మొహాలు పెడతారు. ఆనక నాన్న నన్ను పట్టుకుని మొట్టికాయ వేస్తాడు. నిజం అయితే మాత్రం అప్పుడెందుకు చెప్పాలని. మళ్ళీ నవ్వుతాడు కూడా.

ఇంకోసారి ఇలాగే అయింది. నాన్న ఊళ్ళో లేడు. నాకు అర్జంటుగా డబ్బు కావల్సింది. అమ్మని అడిగానుగదా అర్జంటుగా డబ్బుకావాలి అని. ఏడిశావు లేదుపో ఇంట్లో అసలే ఇబ్బందిగా ఉంది అంది అమ్మ.

నాకు నాన్నమీద కోపం వచ్చేసింది. డబ్బు లివ్వకుండా ఊరెళ్ళి అమ్మని ఇలా కష్టపెడతాడా అని. పరే నాకూ అర్జంటుగా కావాలిగా. చావుపాటి పక్కింటి పిన్నిగారి దగ్గర ఓ అర్జంటా అప్పు అడిగాను. ఓ కాలీ పెట్టె ఓ బొంగరం కొని, మిగతా డబ్బులో లియ్యం బస్తా బొగ్గులూ అవీ కొందామని. ఆవిడ నామాటలు నమ్మలేదే. ముద్దిస్తానా అంది అర్జంటా సంగతి చెప్పకుండా. నాకు కోపం వచ్చేసింది. నిజం చెప్పినా లోకులు నమ్మరుగదా అని. లోకులు — అంటే పిన్నిగారూ వాళ్ళూనూ.

కాని నేను చెప్పింది నిజం కాదులు. అమ్మదగ్గర డబ్బులు ఉన్నాయలు. ఉత్తినే అంది లేదని.

లేదు అంటే ఇవ్వనని అర్థం అన్నమాట. అని అప్పుడు తెలిసింది. ఈ అమ్మ మాటలు మలుపుకున అర్థం అవవు.

అంతెందుకు. అమ్మ పేరు రాధ కదా. నాన్న రాధా అంటాడు. ఒక్కోసారి పిల్లా అంటాడు. అంటే నవ్వుతుందా, నేను అలా పిలిస్తే చెవ్ వెధవకానా అంటుంది కోపంగానూ, నవ్వుతూనూ.

ఓపారేం బజేగా అయిందిలే.

నాన్నేంచేశాడంటే — అదికాదు, ముందస్తుగా అమ్మ వంటింట్లో వంట చేస్తోంది. నాన్న పిలిచేశాడంటే తలుపు దగ్గర దాంకుని, అచ్చంగా వాళ్ళంటి గొంతుకతోటే, "పిల్లా వంటయిందా" అన్నాడు. అనేసి నవ్వుతూ వంటింట్లో కెళ్ళాడు. అమ్మ అటువేపు తిరిగి ఉందిగా. చూళ్ళేదు. నేనే అనుకుంది.

ఆపళంగా, "వెధవకానా ఏమిటా ఫోనరు!" అంటూ గిర్రున ఇటు తిరిగింది. తిరిగితే ఇంకేముంది. వచ్చేరం! అక్కడ నేను లేను, నాన్న ఉన్నాడు. అయితే, నాన్న ఇందాక నవ్వుతున్నాడు. ఇపుడు వచ్చెర్యపడి పోయేస్తున్నాడు.

అప్పుడు అమ్మకి కోపం వచ్చేసింది. "బావుంది, మంచీ చెడ్డా లేకుండా ఏమిటా పరపాలు" అంది. పరపాలంటే నాకు తెలీదు.

నాన్న వచ్చేసి, అమ్మ పక్కనే కూచుని, నువ్వు పిల్లవికానా అన్నాడు. అయినా అమ్మ నవ్వలేదు.

నన్ను నోట ఎలాటిమాట రాకూడదమ్మా అంది మెల్లగా.

అంతట్లోకి అమ్మ కళ్ళలోంచి మెల్లగా నీళ్ళు వచ్చాయి.

అమ్మ ఏడుస్తోంది. మా అమ్మని నువ్వెందుకు కోప్పడ్డావు అని నాన్నని కోప్పడ్డాను నేను.

అబ్బే అమ్మ విడవటం లేదు. ఉట్టిపాయలు తరుగుతోంది కదూ. అందుకనా అన్నాడు నాన్న అమ్మకి కళ్ళు తుడుస్తూ

కాని అక్కడ అప్పులు ఉట్టిపాయలు లేవ్!

అక్కడి ఉట్టిపాయల్లేవు అన్నాను నేను.

నాన్నకి కోపం వచ్చింది. నేను నిజం చెప్పినా సరే పాడ అన్నారు కోపంగా.

అందుకే నిజం ఎప్పుడు చెప్పాలో నాకు నిజంగా తెలియన్నాను. నువ్వడిగితే నిజం ఎప్పుడూ చెప్పకూడదు.

ఎప్పుడూ అంటే, అప్పులు ఎప్పుడూ నిజం చెప్పకూడదని కాదు. అప్పుడూ ఎప్పుడూ అని అర్థం అన్నమాట.

ఇప్పుడు నేనున్నానా, బాబాయి ఉన్నాడా. రాబాయీ నేను ఎప్పుడేనా అలా పైకి వెళ్ళామా. అక్కడి ఇంట్లోంచి అప్పులు కుర్రాళ్ళు ఉంటారా. అప్పుడు రెండుజడల అమ్మాయో, ఒక్కజడల అమ్మాయో తోడ్కుమంచి నడిచి వెళ్ళిపోతోంది. గదా.

అప్పుడు ఈ బాబాయీ వాడి స్నేహితుడు ఈలు వెయ్యాలిగదా. వాళ్ళకి పాపం రాదుగదా. అప్పుడు నన్ను ఈలవేసి పెట్టమంటారు.

నేను ఖయిమని ఈలవేస్తా. వాళ్లు బాగా వచ్చు. కాకిలగ్గర నేర్చుకున్నామనే. కాకిలు చీకిలు కాలుస్తారు. నేను కాల్చనుకో. అయినా వాళ్ల దగ్గర కుంపటి వున్నాయి. తెలుకాలండితోలినప్పుడు నెనిలో పెట్టుకోవాలిగా అందుకు.

చీకిలు ఇంకోందుకు కూడా మంచిది. అమ్మ శివపురం బామ్మదగ్గరికి వెళ్ళి మీద పడేస్తానంటే, కాణీ ఇచ్చేస్తుంది. అందుకు.

మేం, అప్పుడు నేను యీలంవేస్తే బాబాయి వాడి ప్రెండ్లు కలిసి, ఓ కాణీయో ఫైడాలో ఇచ్చేస్తారు. ఇపుడు నేను ఆ కాణీయో ఫైడాలో పెట్టుకుని ఇంటికి వస్తాను. అమ్మ నా జేబులు తమిడి ఎక్కడిదిరా బుడుగూ కాణీయో ఫైడాలో అంటుంది. తమిడి అంటే జేబులు వెతికి కాణీలు లాక్కోడం. అప్పుడు నేను ఆ కాణీ ఎక్కడిదో చెప్పానుకో – కోసేస్తుంది. ఇంకెప్పుడూ అలాటి పని చెయ్యకేం బాలాయి వెధవా అంటుంది. అందుకని ఓసారి నిజంచెప్పి మొట్టికాయలుతింటే, రెండోసారి నిజం చెప్పకూడదు.

అయినా యీ పెద్దాళ్ళకి అన్ని గొడవలూ కావాలి. నేను మొగాడ్ని గదా, వీధిలోకి వెళ్ళి కాణీ సంపాదించుకుంటే ఎక్కడిదీ అని ఎందుకు అడిగేడం. ఎందుకు మనచేత అనవసరంగా వితెం చెప్పడం? మళ్ళీ కొట్టడంకు? అందికే వాళ్లు కోపం – అన్ని గొడవలూ వీళ్ళకెందుకని.

ఆఖరికి బాబాయి సీతకి శాంతిలు రాసినా ఏళ్ళకే కావాలి. శాంతిలు అంటే వాళ్లు వెలిరు. ఇవి బాలాయి దగ్గర ఉంటాయి. లోల్లు ఉంటాయి. రాసి మళ్ళీ చింపేస్తారు. మళ్ళీ రాస్తారు.

మేం, ఓసారి బాబాయి ఈ శెట్లు (మాట్లాడికి అన్ని ఉత్తరాలా ఉంటుంటే) వా చేతికిచ్చి, సీతచేతికిచ్చి రమ్మన్నారు. నేను వెళ్ళేసరికి సావిట్లో సీత వాన్ని కూర్చున్నారు. వాళ్ళకెందుకు చెప్పి అన్ని గొడవలూను.

ఎవరికిరా ఆ ఉత్తరం అన్నారు.

ఎవరికో నీ కెందుకురా అన్నాను నేను.

ఛీ పిచ్చి ఇలా రా అనేసి వాడు నన్ను గభుక్కుని పరేస్కున్నాడు. చేతిలో ఉత్తరం లాక్కున్నాడు. చూసి హాఁ అన్నాడు.

ఏం పోగరు రాస్కెల్. నా కూతురికి ఉత్తరం రాస్తావా? చెప్తా ఉండు అన్నాడు వాడు.

లేకపోతే నీకు రాస్తాడా అన్నాను నేను.

అసలు బాబాయి ముందరే చెప్పాడు. వాళ్ళ నాన్నకి చచ్చినా ఇవ్వద్దని. మరి నీకు లాక్కున్నాడుగదా. ఎలా, నీకు, మా నాన్న అందరూ కలసి బాబాయికి సైకేలు చెప్పేస్తారని నాకు అవమానం వేసింది. తాతకూడా వేసింది. నీళ్ళమీద కాదు, బాబాయిమీద.

నేనాక్కడ అప్పుడు ఒకటి అనుకున్నా. బాబాయిని రప్పించాలని.

నేను ఇలా అందర్నీ బోల్తాపెట్టి రప్పిస్తాను. రప్పించడం అంటే కాపాడ్డం. అంటే నాకు తెలీదు.

యేం, సీత నాన్న ఆ ఉత్తరం పట్టుకుని దాంట్లో ఏం అంటున్నాడు కదూ. అని లాక్కు పారిపోవాలనుకున్నా. కాని అందరే, వాడు చాలా ఎత్తుగదా.

ఓ సారి నవ్వెత్తుకోవూ అని అడిగా.

ఛీ పోవోయ్ నిన్నూ మీ బాబాయికి కూడా చితక్కొడతాను అన్నాడు. అప్పుడు నేను కంచెం దూరంగా నిల్చున్నాను.

బాబాయిని రప్పించడం ఇంకెలా—

అప్పుడు ఇంకో ఉపాయం వచ్చింది. ఉపాయం అంటే అబద్ధం.

ఒరేయ్ సీత నాన్నా! మరేం, ఆ ఉత్తరం బాబాయి కాదూ. నేనే రాశా ఓచ్చి అనేసి పరిగెడు కెళ్ళిపోయా.

bapubomma.com

bablubomma.com

ఇన్నుసు నేను కలుపుకున్న వేళిటో? - అహా -
మరెంతేమా - రేపు డాక్టరు ఏంతిన్నావని
అడుగుతో చెప్పాడ్డూ---

cartoonmma.com

bapubomma.com



bapubomma.com

bapuchitrama.com

ఎవర్నా చూస్తే నవ్వొస్తోందా!
అలాగంటుంటే తప్పని చెయ్యనం!
హయ్యో రామ! మీకసలు జ్ఞానం లేదే!
మరి తోసుకోడం కూడా చేతకా
ఎలాగంటే – జాగ్రత్తగుండాలి తరవ!
ఈ యింటా అన్నిపనులూ నేనే
చేసిపెట్టాలా మీకు! హయ్యోరామా!
ఇలాతెండి తోసుకో వారమూనూనెనే
ఎక్కించి నెమదా నాదం- తోసుకో తో మీ
పొంట్లకో చొక్కాలకో మీదినొళ్ళ
చిత్తాలు కుట్లు కున్నట్లే!

పోలీసు వారం లో పరీక్షలో కొట్టినవే - ఈ కారణ మంటారా!
పాత్ర కింకో బుద్ధి పుట్టి నెత్తురోసికి నాతనయుడంటా పొలమున్న వేస్తున్నా కనడం లేదు—
పొలాన్నున్న కాయగూరలు మోసేసి నేనొక్కత్తినే తాగుతున్నాను—
పోలీసు సగానికి మంత్రించేసి తగరిటెడు పెరుగు నేనే పన్నుతుని మీకు మజ్జిగ పోస్తే కదా పోతున్నా - ఈ వారంలో కూరగాయలు మీరు పెట్టగలారా సరిపే....
కాలం మన్ను తెలియని ఆత్రం తెలుసు కోవాలంటే ఎలా?

bapubomma.com

bapubomma.com

bapubomma.com

bapuhama.com

bapubomma.com

bapuboomma.com

మాఇంటిలో ఆడపిల్ల పుట్టినదానికొకరకం - నేను - నేను అబ్బాయిలు
చెప్పుతున్నాను - ఇలాంటివో నిన్నోనమా - అక్కడికి అందరూ చెప్పారు -
అబ్బాయిలాంటితే ఆడపిల్లలు పుడుతారనా - నన్ను - నన్ను
క్షమించవనన్నా - నీ - గానపేసుకొంటా - ననన్నా -...

bapubomma.com

ఇదిగో- చెప్పులో మేకు గుచ్చు
కుంటోంది గానీ- ఏ పాత్రం కాయో-
పాడ్డవన్న చేసిన గాని మంకోర్
ఇలా పటోని-

bapubomma.com

bapuboomma.com

వస్తున్నా నే బాబూ - వస్తున్నా -
పస్తించెయ్ -

ఏంటే తమాషాగా వుందే! ఆవిడకి కొమ్ము తో తెచ్చా!
మై ఏమో తాతా?
అవాంటి-ఇల్లిమ్మగారూ-వానికి బోతెడు కొంపలోబిందియుండి-కొన్ని ఆవులు పుట్టకే కొమ్ములేకుండా పుడతాయండి-దీనిమీలా గాని కొమ్ములిచ్చినగవండి-కొన్నిటికి కొమ్ములు తీసేత్తారండి-ఇంకొన్ని జాతి ఆవులకి అసలు కొమ్ము తో వుండవండి-మీరిచ్చిన ఆవుకి కొమ్ములేవి పోయాని క్కారణం అని ఆవు గావండి - గుర్తుంది
శంకర్

నీ మీద ఎవరో అప్పుడే
పుస్తకం కూడా రాసేశారు



bandbomma.com

ఈగోంతునాప్పేవిటో - సినిమాకు
వెళ్ళమని సూచించుకోవడమా

baapubomma.com